

## వెలిగొండ ప్రాజెక్టు వద్ద యువకుడు ఆత్మహత్య

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 24 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 21

# ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

### - 302 మంది రక్తదానం





2లో

అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 23)

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆశాకిరణం, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు మార్కాపురం పట్టణంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని బొగ్గవరపు కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం లో 302 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ సందర్భంగా బొగ్గరపు కళ్యాణ మండపంలో శాసనసభ్యులు భారీ కేక్ కట్ చేసిఅందరికీ పంచిపెట్టారు. శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ లోకేష్ బాబు జన్మదినం అంటే తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు పండుగ రోజు అని, లోకేష్ బాబు నిండు నూరేళ్లు

## మంగళగిరి తెదేపా కార్యాలయంలో ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



(అగ్ని ప్రతినిధి మంగళగిరి)

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీనియర్ నాయకులు వర్ల రామయ్య, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, ఎమ్మెల్సీ అనురాధ,తెలుగుదేశం నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భార్య ను చంపి శరీర భాగాలను కుక్కర్ లో ఉడికించిన భర్త..!



అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 23) : రాచర్ల మండలం జెపి చెరువు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి,భార్య వెంకట మాధవిని కిరాతకంగా హతమార్చాడు. అనుమానంతో భార్యను హత్య చేసి భార్య శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా నరికి కుక్కర్ లో ఉడకపెట్టాడు. తర్వాత ఆ ముక్కలను రోకలి బండతో పొడిచేసి డ్రైనేజీ కాలవ లో పారపోశాడు. ఈ దారుణ సంఘటన తెలంగాణలో రంగారెడ్డి జిల్లా మీర్ పేట పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కూతురు కనిపించక పోవడం తో మాధవి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అత్యంత దారుణమైన సంఘటన తో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జనం నివ్వెరపోయారు.

## ప్రకాశం జిల్లా లో జనసేన బలోపేతానికి కృషి చేస్తా

### - బాలినేని శ్రీనివాసరెడ్డి



(అగ్ని ప్రతినిధి,మంగళగిరి)

ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మాజీ మంత్రి,జనసేన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ అంశాలపైన మాట్లాడిన ఆయన జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. దీంతో ప్రకాశం జిల్లాలో జనసేన నాయకుల కు కాస్త ఊపు వచ్చినట్లు అయింది.

## వెలిగొండ ప్రాజెక్టు వద్ద యువకుడు ఆత్మహత్య

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 23): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దరిమడుగు నందు విద్యార్థిని విద్యార్థులకు పాయసం ను పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి , పాఠశాల చైర్మన్ ఎస్. సుబ్బారావు అధ్యక్షతన విద్యార్థులందరికీ పాయసమును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చిలుకూరి నాగలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

**మొదటి పేజి తరువాయి**

జీవించాలి అని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.మా పెద్దాయన చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ లోకేష్ బాబుకి ఉంటాయని, ఈ త్రిమూర్తులు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు దావోస్ పర్యటనతో రాష్ట్రం లోకి పెట్టుబడుల ప్రవాహం రాబోతుందని ఇది రాష్ట్ర అభివృద్ధికి మేలు మలుపు అని అన్నారు.పిలుపునిచ్చిన 24 గంటల్లోనే మెగా రక్తదాన శిబిరం ఇంత భారీగా నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మార్కాపురం సూపరింటెండెంట్ డాక్టర్. పి రామచంద్రరావు, హెచ్ఓడి పెథాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్.పివి కళ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీకాంత్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, నియోజకవర్గంలోని ఆయా మండలాల నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## దరిమడుగు జడ్ పి పాఠశాలలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 23): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దరిమడుగు నందు విద్యార్థిని విద్యార్థులకు పాయసం ను పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి , పాఠశాల చైర్మన్ ఎస్. సుబ్బారావు అధ్యక్షతన విద్యార్థులందరికీ పాయసమును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చిలుకూరి నాగలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :



## మోకాళ్ళపై కొండెక్కిన టీడీపీ కార్యకర్త దూదేకుల దస్తగిరి

అగ్ని న్యూస్,గిద్దలూరు(జనవరి 23) : తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి "దూదేకుల దస్తగిరి" పట్టణంలోని 2వ వార్డు కొండపైన వెలసిన శ్రీ నరసింహ స్వామి ఆలయానికి మోకాళ్ళ పై నడిచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కోసం నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని వారి యువఘలం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్నీ సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కారం చేస్తున్నారని వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్టం అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని, అదే విధంగా గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అహర్నిశలుశ్రమిస్తున్నారని భవిష్యత్తులో గిద్దలూరు అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, పిడతల రవి తదితరులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తికి ప్రతిరూపం నేతాజీ




అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 23) : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి స్థానిక బాలుర హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ దేశంలో జాతీయ నాయకులలో జయంతి ఒక్కటే ఉండి వర్ధంతి లేని నాయకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అడ్డుపెట్టి, విదేశాల్లో స్వంత సైన్యం ఏర్పాటు చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. ప్రతి ఒక్కరు కూడా దేశభక్తి జాతీయ భావాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, ఎం. చిన్నయ్య, మద్దెల లక్ష్మి, దేవిశెట్టి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, సతీష్, బి అనిల్ కుమార్, చిన్న సత్యం, వాసవి ప్రియ, డి కాసిం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



అగ్ని న్యూస్,కంభం (జనవరి 23): తెలుఇుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కంభం మండల తెలుఇుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు
.

## నేతాజీ కి నివాళి అర్పించిన మంత్రి గొట్టిపాటి



(అగ్ని ప్రతినిధి,మంగళగిరి): మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం సీనియర్ నాయకులు వర్ల రామయ్య, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, తెదేపా నాయకులు సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.




## ఉయ్యాలవాడ లో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



అగ్ని న్యూస్,గిద్దలూరు(జనవరి23):గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గిద్దలూరు మండల టీడీపీ నాయకులు ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, ఉయ్యాలవాడ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు షేక్ మౌలాలి, నీటి సంఘము అధ్యక్షులు పాపిరెడ్డి నారాయణరెడ్డి ,టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్, మునిస్వామి రెడ్డిలు కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయు లకు స్వీట్లు ,చాకలెట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



- లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగుదేశం శ్రేణులు
- ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, పండ్లు, బ్రెడ్లు పంపిణి
- అన్న క్యాంటీన్ లో ప్రజలకు ఉచిత అన్నదాన కార్యక్రమం

అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 23): రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గిద్దలూరు లో ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. టీడీపీ కార్యాలయం వద్ద లోకేష్ చిత్రపటానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాలాభిషేకం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థ లో సమూల మార్పులు తీసుకొని వచ్చి నాణ్యమైన విద్యను అందించటంలో యువతకు ఉపాధి కల్పించడంలో ఎనలేని కృషి చేస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ అని వారికీ గిద్దలూరు నియోజకవర్గం తరుపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గిద్దలూరు పట్టణ ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. మధ్యాహ్నం అన్నా క్యాంటీన్ లో ప్రజలకు ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ ప్రజలకు భోజనం వడ్డించారుఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, వెంకట దాసు, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

24 శుక్రవారం , జనవరి 2025

## ప్రజల మన్ననలను పొందిన నాయకుడు నారా లోకేష్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 23): తాత అడుగుజాడల్లో నడుస్తూ తండ్రి రాజకీయ స్ఫూర్తితో ప్రజల మన్ననలను పొందిన ఏకైక నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని మాజీ టెక్నాలజీ చైర్మన్ అని డాక్టర్ మన్నే రవీంద్ర అన్నారు. గురువారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పట్టణంలో అట్టహాసంగా ఆయన పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. వైద్యశాలలో జన్మదిన వేడుకలను చేపట్టారు. మన్నె రవీంద్ర మాట్లాడుతూ రాజకీయం అనేది లోకేష్ బాబుకి సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార చేపట్టి నాటి నుండి నూతన వరవడికి శ్రీకరం చుట్టిన ఘనత లోకేష్ కు దక్కుతుందన్నారు. అనేక సంస్కరణలు విద్యా వ్యవస్థలో చేపట్టడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి విదేశాలకు పయనమై రాష్ట్రంలో నూతన కంపెనీల ఏర్పాటుకు శ్రీకరం చుట్టిన ఘనత ఆయనకు మాత్రమే దక్కుతుందన్నారు ఆయన హయంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఒక వైపు జాతీయ నాయకుడిగా పేరుగాంచిన చంద్రబాబు మరోవైపు లోకేష్ ఇంకో పక్కన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని రాష్ట్ర ప్రజల అభివృద్ధి సాధ్యమేనేని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం వైద్యశాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. కార్యక్రమంలో చేకవారి ఆంజనేయులు, షేక్ జిలాని, వడ్లమూడి లింగయ్య,ఊట్ల సీతారామయ్య, వెంకటరెడ్డి, పోతిరెడ్డి రమణారెడ్డి తదితరులతో పాటు భారీ ఎత్తున తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.





## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు


అగ్ని న్యూస్,తర్లుపాడు(జనవరి 23):మండలం లోని లింగారెడ్డి కాలనీ లో ప్రధానోపాధ్యాయులు మౌలాలి, లక్ష్మక్క పల్లి లో ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ బాబు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా మహనీయుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వాతంత్ర పోరాటం లో సుభాష్ చంద్ర బోస్ పాత్ర,ఇండియన్ నేషనల్ ఆర్మీ ఆజాద్ హింద్ ఫౌజ్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల కు స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుమ్మా రాజయ్యకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి23): మండలంలోని గోళ్ళవిడిపి గ్రామానికి చెందిన గుమ్మా రాజయ్యకు సౌత్ఆఫ్రికాలోని ఎపికైజో ప్రోఫిటిక్ బైబిల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. గుమ్మా రాజయ్య చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన ఆ యూనివర్సిటీ ఆయనను గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసి ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్ ను పంపింది. గుమ్మా రాజయ్య ఇప్పటికే వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. నిత్యం వికలాంగు సమస్యల పరిష్కారం కోసం అలుపెంగని పోరాటాలు చేస్తున్నారు. వారికి ఇండ్ల స్థలాలు ఇప్పించడంలోనూ, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయించడంలోనూ కృషి చేస్తున్నారు.ముఖ్యంగా అర్హులైన ప్రతి వికలాంగునికి సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయించడంలో కీలకంగా నిలుస్తున్నారు. ఇలా ఆయన చేస్తున్న సేవలనుగుర్తించిన సౌత్ ఆఫ్రికాలోని ఏపీకైజో ప్రొఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ గ్రహీత గుమ్మా రాజయ్య మాట్లాడుతూ తాను వికలాంగుడు అయినప్పటికీ నిత్యం వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు. వాటితో పాటు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన సౌత్ ఆఫ్రికాలోని ఎపికైజో ప్రోఫిటిక్ బైబిల్ యూనివర్సిటీ తనకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని డాక్టర్ గుమ్మా రాజయ్య తెలిపారు.తనకు గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసి ప్రదానం చేసిన ఎపికైజో ప్రొఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ సేవా సర్పంచుగా బోడ










అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 23): ఉత్తమ సేవా సర్పంచిగా నియోజకవర్గంలోని వెంకటాద్రి పాలెం గ్రామ సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన ఈనెల 26న ఢిల్లీలో జంగనున్న కార్యక్రమంలో సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా పురస్కారాన్ని పొందనున్నారు. గత పంచాయతీ ఎన్నికలలో గత ప్రభుత్వం ఉన్న సమయంలో శ్రీశైలపతి నాయుడు తెదేపా సర్పంచిగా బాధ్యతలు స్వీకరించారు. కానీ గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన చేయకున్నా కూడా పార్టీ మీద అభిమానంతో పంచాయతీలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వెంకటాద్రిపాలెం పంచాయతీ అంటేనే పూర్తిగా గిరిజనం ఉండే పరిస్థితి. ఈ ప్రాంతంలో అభివృద్ధి అంటే ఆషామాషీ కాదు. కానీ బోడ మాత్రం తన సొంత నిధులను వెచ్చించి పాఠశాలల అభివృద్ధి, రోడ్లకు మరమ్మత్తులు, గిరిజన విద్యార్థులకు గిరిజనం కోసం గ్రామపంచాయతీలో అనేక శాశ్వత కార్యక్రమాలు నిర్వహించి ఉన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు జిల్లాకు పంచాయతీల అభివృద్ధికి కృషిచేసిన ఒక సర్పంచ్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఉత్తమ సేవా సర్పంచిగా జిల్లాలో ఒక సర్పంచ్ గా బోడ శ్రీశైల పతి నాయుడు ఎంపిక అయ్యారు. 26 న పురస్కారం పొందనున్నారు. ఈ సందర్భంగా పంచాయతీకి చెందిన ప్రజలు గిరిజనులు సర్పంచి శ్రీశైలపతి నాయుడును అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన వివేకానంద విద్యార్థులు

**- బహుమతి ప్రధానం చేసిన వక్కలగడ్డ**






అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 23): పట్టణంలో మాంద్రూస్ అకాడమీ మ్యాథమెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఒలంపియాడ్ ఆన్లైన్ పరీక్ష నవంబర్ నెలలో నిర్వహించారు. ఈ పరీక్షకు మార్కాపురం లోని శ్రీ వివేకానంద స్కూల్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్న బి. రంగ యశ్వంత్, ఆన్లైన్ పరీక్ష కు హాజరై రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. గర్ల్స్ హై స్కూల్ లో చదివే 9వ తరగతి విద్యార్థిని ఆవుల నాగ భార్గవి ఆన్లైన్ పరీక్ష రాసి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ వేణుబాబు, మాంద్రుస్ అకాడమీ తరపున గురువారం మార్కాపురం పట్టణంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రథమ స్థానం సాధించిన 8 వ తరగతి విద్యార్థి రంగ యశ్వంత్ కు,ముఖ్య అతిథిగా హాజరైన తెదేపా నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్ మెమెంటో, ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోటీ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వివేకానంద స్కూల్ కమిటీ సెక్రటరీ దేవిశెట్టి చంద్రశేఖర్ నగదు బహుమతి 2000 రూపాయలు, మెడల్, వివేకానంద స్కూల్ ప్రెసిడెంట్ సముద్రాల కోటేశ్వరరావు సర్టిఫికెట్ అందించి విద్యార్థి యశ్వంత్ ను అభినందించారు. గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని ఆవుల నాగ భార్గవి కి మెమొంటో, మెడల్, వెయ్యి రూపాయలు నగదు బహుమతి, సుగుణ మోటార్స్ అధినేత సుబ్రహ్మణ్యం, రైల్వే కాంట్రాక్టర్ గాయం నారాయణరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్కూల్ ప్రెసిడెంట్ సముద్రాల కోటేశ్వరరావు, సెక్రటరీ దేవిశెట్టి చంద్రశేఖర్, ట్రెజరర్ బొంతల సుధాకర్ రావు, ప్రిన్సిపాల్ మల్లికార్జున,ఉపాధ్యాయులు,గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 23): మండలం లోని అన్ని గ్రామాల్లో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తర్లుపాడు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో తర్లుపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ చైర్మన్ వెన్నా రాజారాం రెడ్డి విద్యార్థులకు పాఠశాల లో ప్రతి క్లాస్ లో విద్య లో రాణించిన విద్యార్థులకు బుక్స్ పెన్ను లను, హిందూ పాఠశాల లో స్కూల్ చైర్మన్ పఠాన్ ఫీరోజ్ ఖాన్ పర్యవేక్షణ లో విద్యార్థులకు టిడిపి సీనియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య ఆర్థిక సహాయం తో హిందూ పాఠశాలకు చెందిన 100మంది విద్యార్థులకు బుక్స్ పంపిణీని గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్లసుబ్బయ్య చేతులు మీదుగా అందజేశారు జగన్నాథ పురం లో గ్రామ కమిటీ అధ్యక్షులు తంగిరాల అనిల్ ఆధ్వర్యంలో మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగాగా జరిగాయి. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు గోసు వెంకటేశ్వర్లు, ఈర్ల పెద్ద కాశయ్య,షేక్ ఖాసిం వలి, దొడ్డా సుబ్బారెడ్డి, వనపర్తి నాగేంద్ర, ఈర్ల శ్రీనివాసులు,షేక్ వనం మాబు బాషా, బొప్పరాజు శ్రీకర్ పాల్గొన్నారు.



## భవిష్యత్తు నాయకుడు లోకేష్ బాబు

**- ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 23): రాష్ట్ర రాజకీయాలలో యువతకు ఆదర్శంగా నిలుస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చరిత్రలో నిలిచారని ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలో లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ ని కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో నారా లోకేష్ భవిష్యత్తు నాయకుడిగా ప్రజల మన్ననలను పొంది ఉన్నారన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి తగిన పరిష్కారం చూపిన ఏకైక నాయకుడు నారా లోకేష్ అన్నారు. విద్యావ్యవస్థలో సైతం సమూల మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## శిరస్త్రాణం ధరించి ప్రాణాలు కాపాడుకోండి

**- ఎమ్మెల్యే కందుల**

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 23): ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మార్కాపురం పట్టణంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక ఎస్వీకేపీ కళాశాల నుండి ర్యాలీ ప్రారంభించి గడియార స్తంభం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందులు నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం వలన చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయని పరిమితికి మించి వాహనాలలో ప్రయాణాలు చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు కచ్చితంగా రక్షణ కవచాలను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, చరవాణిలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు మూల మలుపులు దగ్గర తగు జాగ్రత్తలు సూచనలు పాటించాలని తెలిపారు. ఆర్టీవో అమర్ నాయక్ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు మాట్లాడుతూ ప్రమాదాలు నివారించుటకు ప్రతి ఒక్క వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని సూచించారు.రహదారి భద్రతా ప్రచారం... శ్రద్ధ వహించండి అంటూ నిర్వహించిన వాక్తాన్ ర్యాలీలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ వాహనాలపై ప్రయాణం చేసే ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి ఇంటిదగ్గర మీకోసం ఎదురు చూస్తున్న కుటుంబాలు కోసం జాగ్రత్తగా గమ్యం చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమల పాఠశాల ఎన్ సి సి విద్యార్థులు ప్లకార్డులతో వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని పట్టణ ఎస్సై సైదుబాబు పర్యవేక్షించారు.



## దిగువమెట్ట చెంచుకాలనీ లో ఉచిత ఆధార్ సేవల కేంద్రం ఏర్పాటు



అగ్నిన్యూస్,గిద్దలూరు(జనవరి 23): ఐ.టి.డి.ఎ శ్రీశైలం ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట శివ ప్రసాద్, ఆదేశాల మేరకు ఎ.పి.ఐ.ఓ జిల్లా చెంచు గిరిజన గ్రామాల అధికారి మధుసూదనరావు దిగువమెట్ట చెంచుకాలనీ లో ఉచిత ఆధార్ సేవల కేంద్రం ఏర్పాటు చేసి గురువారం చెంచు గ్రామ ప్రజలకు 20 కొత్త ఆధార్ సర్వీసులు, 5 బయోమెట్రిక్ అప్డేట్స్ , 5 డెమోగ్రఫిక్ అప్డేట్ సర్వీసులు మొత్తం 30 సర్వీసులు అందజేయడం జరిగింది.ఇదే విదంగా చెంచు ప్రజలకు కావలసిన మౌళిక సదుపాయాల గురించి చర్చించి వారిలో అర్హత ఉన్నటువంటి వారికీ కావాల్సిన ఆవశ్యకపత్రాలు, ముఖ్యమైన కార్డులు డ్రైవ్ ద్వారా అందజేస్తామని వివరించారు. వారి జీవన విధానాలు మెరుగుపరచుకొనుటకు ఉపాధిహామీ పనులు వినియోగించు కోవాలని వివరించారు. ఈ క్యాంప్ ను ఆధార్ ఆపరేటరు మహమ్మద్ దవల ద్వారా సిటీ ఆధార్ సంస్థ కో ఆర్డినేటరు కమల్ సమన్వయము తో జరిగింది. ఇక్కడ నూరు శాతం క్రొత్త ఆధార్, అప్డేట్ సర్వీసులు పూర్తి అయ్యేవరకు క్యాంపులు కొనసాగించి సేవలు అందిస్తామని సూచించారు.

## విద్యార్థులకు చేతి వ్రాత పై శిక్షణ



అగ్ని న్యూస్, తర్లుపాడు (జనవరి 23) : నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకుని మండలం లోని లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చేతి వ్రాత పై శిక్షణ ఇప్పించడం జరిగింది. విద్యార్థుల తల రాత మారాలి అంటే వాళ్ళ చేతి వ్రాత బాగుండాలి అని గుర్తించి, విద్యార్థులకు వ్రాత యొక్క ప్రాముఖ్యత ని వివరించారు. ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్ తన సొంత నిధులతో 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్సిల్స్ అందజేశారు. 3 రోజులు హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ ఇచ్చిన అడ్వకేట్ సిహెచ్ తిరుపాలయ్యకి 3 వేల రూపాయలు అందచేశారు నిరంతరం విద్యార్థుల అభ్యున్నతి కి కృషి చేస్తూ , తన సొంత ఖర్చు చేస్తున్నజగన్ ని విద్యార్థుల తల్లిదండ్రులు,అలాగే గ్రామస్థులు అభినందించారు





# అక్షరాస్యత పెంచడం కోసం ఉల్లాస్

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జనవరి 23):స్వయం సహాయక సంఘాలలో డ్వాక్రా మహిళలు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వము ప్రవేశపెట్టిందని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. గురువారం పెద్దారవీడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఉల్లాస్ అక్షర వెలుగు కార్యక్రమం వెలుగు ఏరియా కోఆర్డినేటర్ అధ్యక్షతన జరిగినది.అనంతరము ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి వాలంటీరు పదిమంది నిరక్షరాస్యులైన మహిళలకు చదువు చెప్పి వారిని చదవడం రాయడం అంకెల పరిజ్ఞానంలో నేర్పించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో నిరక్షరాస్యులు 4920 మందిని అక్షర అభ్యాసకులుగా గుర్తించామని ఏరియా కోఆర్డినేటర్ డి దానం తెలిపారు. వయోజన విద్య ఉపసంచాలకులు పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 492 మంది వాలంటీర్లను గుర్తించామని వారిద్వారా వారి శిక్షిస్తారా 4920 నిరక్షరాశులకు శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.అనంతరము రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు కేకులు కట్ చేశారు. అనంతరం అక్షర వెలుగు పాఠ్యపుస్తకాలను వాలంటీర్లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం, వయోజన విద్య సూపర్వైజర్స్ కే వెంకటేశ్వర్లు, రజిని,మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జడ్డా రవి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, సర్పంచులు ఇండ్ల రామకృష్ణారెడ్డి, ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు దండా వెంకటేశ్వర రెడ్డి, భూతపాటి అబ్రావతి, ఏపీఎంలో ఆర్ కృపమ్మ, డి పోలయ్య, ఎన్ వెంకటయ్య, పి శ్రీనివాసరావు, పీ ఎడ్వర్డ్, పెద్దారవీడు వెలుగు మండల సమైక్య అధ్యక్షురాలు మఠం సాధన, ఐదు మండలాల సీసీలు, వివో ఏలు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# జడ్పీ బాలికల పాఠశాలలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి23):
స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం విద్యా కమిటీ చైర్మన్ పఠాన్నాగూర్ ఖాన్ ఆధ్వర్యంలోరాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా కేక్ కటింగ్ చేసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)